క్లుప్తంగా

'హాత్ సే హాత్' జోడో యాత్ర కరపత్రాల పంపిణీ



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్

నారాయణఖేడ్: అంత్వార్‌లో గురువారం హాత్ సే హాత్ జోడో యాత్రను మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్ ప్రారంభించారు. ముఖ్య నాయకులు నగేష్ షెట్కార్, తాహెర్, రాఘవాచారి, జనార్దన్, సుభాష్‌పటేల్ పాల్గొన్నారు. ఖేడ్ పట్టణంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి యాత్రకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి కాలనీల్లో పంపిణీ చేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భోజిరెడ్డి, కౌన్సిలర్లు దారం శంకర్, రాజేష్ చౌహాన్, వివేకానంద్, ముఖ్య నాయకులు సుధాకర్‌రెడ్డి, సద్దాం, హన్మాండ్లు, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.
జహీరాబాద్ టౌన్: మాడ్గిలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మక్సూద్, కండెం నర్సింలు, నర్సింహ్మారెడ్డి, హర్షద్‌అలీ, నరేష్‌గౌడ్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు. జహీరాబాద్ మండలంలో శేఖాపూర్ బీజేపీ కార్యకర్తలు గీతారెడ్డి సమక్షంలో చేరారు.

పెళ్లికి ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): పేదింటి పెళ్లికి బీఆర్ఎస్ నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ ఆర్థిక సాయం చేశారు. గురువారం వీరన్నగూడెం గ్రామానికి చెందిన మున్నూరి సంతోష–సత్యనారాయణల కుమార్తె వివాహానికి ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు రూ.10వేల నగదు అందజేశారు.

నేడు కేంద్ర బృందం రాక



ముస్తాబైన కుకునూరుపల్లి ఆరోగ్య కేంద్రం

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించేందుకు ఈనెల 27, 28 తేదీల్లో జాతీయ నాణ్యతా ప్రమాణాల కమిటీ వస్తోంది. ఈమేరకు సర్పంచ్ పాల్కంపల్లి జయంతితో పాటు జిల్లా క్వాలిటీ టీం సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి ఆస్పత్రిలో ఏర్పాట్లు చేస్తున్నారు. పనితీరులో మంచి ఫలితాలు సాధించడంతో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆరోగ్య కేంద్రం అవార్డులను అందుకుంది.

29న జిల్లా బాల్ బాడ్మింటన్ జట్ల ఎంపిక

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అండర్–15 బాల్ బాడ్మింటన్ బాల, బాలికల జిల్లా జట్ల ఎంపిక ఈనెల 29న నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొట్టం భైరయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ పీవీ రమణ తెలిపారు. గురువారం మిరుదొడ్డిలో వారు మాట్లాడుతూ... బీహెచ్ఈఎల్ రామచంద్రాపురంలోని సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ ఓల్డ్ ఎంఐజీలో మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా జట్ల ఎంపిక ఉంటుందన్నారు. 02-01-2007 తర్వాత జన్మించిన వారు రెండు పాస్ ఫొటోలతో పాటు బోనోఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9440703038, 9704746511 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

బహుమతుల అందజేత



విద్యార్థులతో న్యాయమూర్తులు రఘురాం, భవాని, స్వాతిరెడ్డి

సిద్దిపేటకమాన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, కార్యదర్శి ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ పాఠశాలల్లో 'సాంస్కృతిక బాలల హక్కుల పరిరక్షణ అంశం'పై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు న్యాయమూర్తులు గురువారం బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ రఘురాం మాట్లాడుతూ.. పిల్లలకు చిన్ననాటి నుంచే రాజ్యాంగం, చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు వ్యాసాలను అద్భుతంగా ఆవిష్కరించారని లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి స్వాతిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి మంతూరి సత్యనారాయణ, న్యాయవాదులు రాజేశ్వర్‌రెడ్డి, సూపరింటెండెంట్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్‌లో జెండా వందనం చేస్తున్న మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాఘవరెడ్డి



రామచంద్రాపురం (పటాన్‌చెరు): జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఘనంగా గణతంత్ర వేడుకలు

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ కుల సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రముఖుల వేషధారణతో అందరినీ ఆకర్షించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు



సదాశివపేట(సంగారెడ్డి): గౌరవ వందనం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ నవీన్‌కుమార్, సిబ్బంది



ఝరాసంగం(జహీరాబాద్): తహసీల్దార్ కార్యాలయంలో జెండావందనంలో అధికారులు



జోగిపేట: ముదిరాజ్ సంఘం భవనం వద్ద జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్



సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేటలోని సీపీఐ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో వేడుకల్లో పాల్గొన్న భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరదరాజన్



పటాన్‌చెరు టౌన్: డీఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ వేణు గోపాల్ రెడ్డి



న్యాల్‌కల్(జహీరాబాద్): నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



రాయికోడ్(అందోల్): జెండాకు వందనం చేస్తున్న నాయకులు అధికారులు



కవాతులో విజయం సాధించిన భవాన్స్ పాఠశాల విద్యార్థులు



న్యాల్‌కల్(జహీరాబాద్): జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ అంటోని



మునిపల్లి(అందోల్): ఎంపీడీఓ కార్యాలయంలో జెండావందనం చేస్తున్న శైలజా శివశంకర్



న్యాల్‌కల్(జహీరాబాద్): బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ తదితరులు



కవాతు నిర్వహిస్తున్న విద్యార్థులు



పటాన్‌చెరు: నగదు, బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే



న్యాల్‌కల్(జహీరాబాద్): శ్రీవాణి విద్యాలయంలో మాట్లాడుతున్న డీఎస్పీ

రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

చిన్నశంకరంపేట(మెదక్): రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మడూర్ గ్రామంలో రైతు సహకార సంఘం సమావేశ మందిరం ప్రారంభించడంతో పాటు ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన ఉచిత విద్యుత్‌ను అందించడంతో పాటు ధాన్యం కొనుగోలు ద్వారా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. రైతు సహకార సంఘం ద్వారా ఎరువులు, విత్తనాలు విక్రయించడం ద్వారా రైతు సహకార సంఘాలు బలోపేతం అవుతున్నట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మడూర్ పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ నర్సమ్మ, ఎంపీటీసీ విజయలక్ష్మి, జెడ్పీటీసీ మాధవిరాజు పాల్గొన్నారు.



సహకార సంఘం మీటింగ్‌హాల్ ప్రారంభిస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

వసంత పంచమి వేడుకలు

ఝరాసంగం(జహీరాబాద్): బర్దిపూర్ దత్తగిరి మహరాజ్ ఆశ్రమంలో వసంత పంచమి వేడుకలు ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ సిద్ధేశ్వర స్వామి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మాతశ్రీ అనసూయ, అర్చకుడు శివ శంకర్ స్వామి పాల్గొన్నారు.
నారాయణఖేడ్: ఖేడ్‌లో వసంతపంచమిని ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ బాలాజీ, సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల ప్రధానాచార్యులు సంజీవరెడ్డి, మునిగాల మాణిక్ ప్రభు, దారం వీరేశలింగం, పట్లోళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌జ్యోషి, అర్థం చంద్రశేఖర్, కిష్టయ్యమాస్టారు పాల్గొని అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం డీఎస్పీని శాలువా కప్పి సన్మానించారు.



సరస్వతీ పూజలో పాల్గొన్న డీఎస్పీ తదితరులు

సంక్షిప్త వార్తలు

◆ **అఖండ సంకీర్తన**

పటాన్‌చెరు టౌన్: హిందూ సమాజ్ సేవ నవయువక్ సమితి ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని ఐబి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 24 గంటల అఖండ సంకీర్తన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, వినోద్, పాల్గొన్నారు.
కాంగ్రెస్ నాయకులు: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు, నర్సింహా రెడ్డి పూజలు నిర్వహించారు.

◆ **కేంద్ర హోంమంత్రికి వివాహ ఆహ్వాన పత్రిక అందజేత**

నారాయణఖేడ్: ఖేడ్ పట్టణానికి చెందిన సుప్రీం కోర్టు న్యాయవాది శెట్టి ఉదయ్‌కుమార్‌సాగర్, నాగరేఖ దంపతుల కూతురు డా.శౌర్య వివాహ ఆహ్వాన పత్రికను హోంమంత్రి అమిత్‌షాకు ఆయన అందజేశారు.

◆ **కేలండర్ ఆవిష్కరణ**

సంగారెడ్డి మున్సిపాలిటీ: బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్‌లో గురువారం వివేకానంద సేవాసమితి కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవ సమితి జిల్లా అధ్యక్షుడు మధురనేని శేషాద్రి, రమేశ్, అమీన్పూర్ కౌన్సిలర్ దాత, విక్రమ్, సంతోష్, శివ, భాస్కర్, పాల్గొన్నారు.

◆ **కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ**

జహీరాబాద్ టౌన్: రజక సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే మాణిక్‌రావు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ పెంట రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహీఉద్దీన్, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్, మొహమ్మద్ యూనిస్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు సందీప్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ మాణిక్యం, రాజు, వెంకటేశం, శివన్న, అశోక్, శ్రీకాంత్, మోగులప్ప, సిద్దు, రవి, పాల్గొన్నారు.

◆ **ఉత్తమ సేవలకు పురస్కారం**

ఝరాసంగం(జహీరాబాద్): తహసీల్దార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ యాసిన్‌లకు జిల్లా కలెక్టర్ డా.శరత్ ఉత్తమ పురస్కాలను అందజేశారు. జిల్లా పరిషత్తు చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, అడిషన్ కలెక్టర్ వీరారెడ్డి, రాజర్షిషా పాల్గొన్నారు.
రాయికోడ్(అందోల్): మండల పశువైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి, 108లో పైలెట్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు



కల్హేర్(నారాయణఖేడ్): రుణాలు అందజేస్తున్న గుండు వెంకట్‌రాంలు

కల్హేర్(నారాయణఖేడ్): రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తున్నామని డీసీసీబీ డైరెక్టర్ గుండు వెంకట్‌రాంలు తెలిపారు. గురువారం సిర్గాపూర్ మండలం బొక్కస్‌గాం పీఏసీఎస్‌లో రైతులకు రూ. 20లక్షల రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు, సిబ్బంది సతీష్, అజయ్ పాల్గొన్నారు.

పాతపంటల జాతర



కోహీర్(జహీరాబాద్): గొడిగార్‌పల్లిలో పాతపంటల బండ్ల ఊరేగింపు

కోహీర్(జహీరాబాద్): గొడియార్‌పల్లిలో పస్తాపూర్ డీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం 23వ పాతపంటల జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూయమ్మ ఎడ్ల బండ్లకు పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ సూపర్‌వైజర్ బి చుక్కమ్మ, విజయలక్ష్మి, మంజుల, కమలమ్మ, చంద్రమ్మ, నర్సమ్మ, వినయ్ కుమార్ బాలన్న పాల్గొన్నారు.

ప్రశంస పత్రం అందుకున్న పాలశీతలీకరణ మేనేజర్ డేవిడ్

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పాలశీతలీకరణ మేనేజర్ డేవిడ్‌రాజ్ ఉత్తమ సేవలకుగాను ప్రశంస పత్రం అందుకున్నారు. సంగారెడ్డిలో జరిగిన గణతంత్ర దినోత్సవేడుకల్లో కలెక్టర్ శరత్ ప్రశంస పత్రం అందించారు.

గౌడ హాస్టల్ భవన నిర్మాణానికి పూజ

పటాన్‌చెరు: గౌడ హాస్టల్ మూడో శాఖ భవనానికి, హాస్టల్ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్ పాలకవర్గ సభ్యుడు దొంతి లక్ష్మి నారాయణ గౌడ్ దాతృత్వంతో నందిగామలో అర ఎకరం భూమిని హాస్టల్‌కి విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యక్షుడు బింగి గణేష్ గౌడ్, పరకాల లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ గౌడ్, కోశాధికారి సోమ శైలజ గౌడ్, సంయుక్త కార్యదర్శి స్వప్న గౌడ్, నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, రాములు గౌడ్, సంజయ్ గౌడ్ పాల్గొన్నారు.



భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న గౌడ హాస్టల్ ప్రతినిధులు

'విద్యార్థి దశ నుంచే భవిష్యత్ ఎంచుకోవాలి'

జోగిపేట(అందోల్): విద్యార్థి దశ నుంచే భవిష్యత్ మార్గాన్ని ఎంచుకోవాలని జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు అన్నారు. గురువారం అందోలు బాలుర ఉన్నత పాఠశాలలో విజేతలకు లయన్స్‌క్లబ్ నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయుడు దిలీప్‌సింగ్ ఠాకూర్, పీఆర్‌టీయు రాష్ట్ర నాయకులు ఎ.మాణయ్య, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, డాక్టర్ అనంతరెడ్డి, ఎం.పద్మనాభరెడ్డి, జోన్‌చైర్మన్ ఎ.రాంబాబు, తోట్ల రామకృష్ణ, పీఈటీ వీబీ శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ దీనబాంధవ్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి సంతోష్‌కుమార్, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు రవిశేఖర్‌రెడ్డి, ప్రదీప్‌గౌడ్, జి.సంతోష్‌కుమార్, మల్లేశం పాల్గొన్నారు.



అందోల్‌లో బహుమతులు ప్రదానం చేస్తున్న సీఐ నాగరాజు

ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

పటాన్‌చెరు: ముత్తంగి విజేత కాలనీలో శ్రీ శివపంచాయతన సహిత ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, మెరాజ్ ఖాన్, వెంకట్ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

కేతకి ఆలయానికి బంగారం విరాళం

ఝరాసంగం(జహీరాబాద్): కేతకి సంగమేశ్వర ఆలయ అభివృద్ధికి బంగారం విరాళంగా అందించారు. గురువారం మండల పరిధిలోని జీర్లపల్లి గ్రామానికి చెందిన నవాజ్ రెడ్డి, వెంకట్ రెడ్డిలు రెండు తులాల బంగారాన్ని విరాళంగా ఆలయ అధికారులకు అందించారు. సర్పంచ్ జగదీశ్వర్, ఎంపీ నాగన్న, నాగేశ్వర సజ్జన్ పాల్గొన్నారు.



ఝరాసంగం(జహీరాబాద్): విరాళం అందిస్తున్న భక్తులు